# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :281 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 11-01-2024 | పేజీలు:4 వెల: 2.00


## నెలాఖరులోగా మేడారం పనులు పూర్తి

హైదరాబాద్,మేడారం జాతరపనులన్నీ జనవరి 31 లోగా పూర్తి చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఏర్పాట్లపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మంత్రులు ఉన్నతస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ సీఎస్ శాంతికుమారి, అధికారులు పాల్గొన్నారు. ఈసారి జాతర ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.75కోట్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మంజూరు చేసిందని తెలిపారు. అన్ని అభివృద్ధి పనులు జనవరి 31లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతంగా అమ్మవార్ల దర్శనం చేసుకొని వెళ్లేలా ఏర్పాటు చేయాలని, ఉచిత బస్ సౌకర్యంతో బస్ ప్రయాణంలో జాతరకు వచ్చే మహిళా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## తెలంగాణలో కొత్త చాక్లెట్లు... అందులో ఏముందంటే...?



హైదరాబాద్, ఇప్పటికే యువత మత్తు పదార్థాల భారీ పడిందని అంటూ ప్రభుత్వాలు, ఇటు తల్లితండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా సిటీలలో ఈ వ్యవహారంపై పోలీసులు చాలా సీరియస్ గా ఉన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు పిల్లలపై కూడా ఇలాంటి ప్రయోగాలు జరుగుతున్నాయి. చాక్లెట్ల రూపంలో మత్తును అలవాటు చేసి, దందాకు తెరతీస్తున్నారు. అలాంటి దారుణ సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.అవును... స్కూల్ కి సమీపంలో ఉన్న ఒక పాన్ డబ్బాల్లో లభించే చాక్లెట్లను విద్యార్థులు తరచూ తింటున్నారు. పాన్ డబ్బాల యజమానులు గత కొద్దిరోజులుగా విద్యార్థులకు వీటిని పంపిణీ చేస్తే అక్కడికి చేరుకునే విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ ఉంది. ఇంతవరకు బాగానే ఉంది కానీ... ఆ చాక్లెట్లు తిన్న విద్యార్థులంతా వింతగా ప్రవర్తించడం మొదలుపెట్టారు. దీంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే... రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో పాన్ డబ్బా ఉంది. అక్కడ ఒరిస్సాకు చెందిన కొందరు వ్యక్తులు విద్యార్థులకు చాక్లెట్లను ఉచితంగా ఇస్తూ వచ్చారు. అయితే ఆ చాక్లెట్లు తిన్న విద్యార్థులు క్లాసులోకి రాగానే మత్తులోకి జారుకోవడం, వింతగా ప్రవర్తిస్తుండటం ప్రసిద్ధ ఉపాధ్యాయులు గమనించారు. ఈ సమయంలో విద్యార్థుల వింత ప్రవర్తనను గమనించిన ఉపాధ్యాయులు.. విషయం ఏంటని ఆరా తీయడం మొదలుపెట్టారు. దీంతో... స్కూల్ సమీపంలో ఉన్న పాన్ డబ్బా వాళ్లు ఇచ్చిన చాక్లెట్లు తినడం వల్లే ఇదంతా జరుగుతోందని గ్రహించారట. ముందుగా వారికి ఉచితంగా ఇస్తూ, క్రమంగా బానిసలైన తర్వాత రూ.20కి ఒక్కో చాక్లెట్ అమ్ముతున్నట్టు గుర్తించారట. దీంతో పాన్ డబ్బాల యజమానులపై పోలీసులకు సమాచారం అందించారు ఉపాధ్యాయులు. ఇలా ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన శంషాబాద్ ఎస్.ఓ.టీ టీం పాన్ డబ్బాలపై దాడులు చేశారు. ఈ దాడుల్లో సుమారు తొమ్మిది కిలోల గాంజా చాక్లెట్లను సీజ్ చేశారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా ఒరిస్సా నుంచి గాంజాతో తయారుచేసిన చాక్లెట్స్ ను తయారు చేసి కొత్తూరు గ్రామంలో పలు కిరాణా షాపుల్లో వీటిని విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. పిల్లలకు ముందుగా ఉచితంగా ఇవ్వడం, అనంతరం వారు అలవాటుపడిన తర్వాత అధిక ధరకు అమ్మి దందా చేయడం వీరి ఉద్దేశ్యమని గ్రహించినట్లు తెలిసింది. దీంతో విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు!!

## లోక్ సభ ఎన్నికలలో సత్తా చాటుతాం...కెటిఆర్

హైదరాబాద్: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం తథ్యమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో స్వల్ప తేడాతోనే అధికారం చేజార్చుకున్నామని, ప్రజలలో కూడా బిఆర్ఎస్ పట్ల ఓటమి తర్వాత సానుభూతి గణనీయంగా పెరిగిందని చెప్పారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నాడు వరంగల్ పార్లమెంట్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీటీసీలు , ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఢిల్లీ చేతుల్లోకి వెళ్లిన తెలంగాణను మళ్లీ తెచ్చుకుందాం

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు. శాసనసభ ఎన్నికల్లో కలిసి మాట్లాడుకునే అవకాశం రాలేదు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాం. తల్లడిల్లి ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాటు చల్లగా కాపాడుకున్నాం. కొన్ని తప్పిదాల కారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందాము. ఇప్పుడు తెలంగాణ మళ్లీ ఢిల్లీ నేతల చేతుల్లోకి వెళ్లింది. మన తెలంగాణ మన చేతులోకి తెచ్చుకునే సమయం ఆసన్నమైంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు, ప్రజలు ఆలోచిస్తున్నారు. తెలంగాణ గళం, బలం ఢిల్లీలో వినపడాలంటే మనం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉన్నది. సమీక్షా సమావేశంలో మీకు మాట్లాడే అవకాశం ఇస్తున్నాము. మీరు చెప్పిన ప్రతీ అభిప్రాయం నోట్ చేసుకుంటాం' అని వివరించారు.అసెంబ్లీ ఎన్నికల్లో తాము చేసిన కొన్ని తప్పిదాల? వల్లే ఓటమి



చెందినట్టు ఈ సమావేశంలో ఆయన ఒప్పుకున్నారు.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ఎక్కువ స్థానాల్లో గెలుస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు పార్టీ నేతలు, శ్రేణులకు భరోసా ఇచ్చారు.

వినయ్ భాస్కర్ పై ఫైర్..

అలాగే, ఈ సమవేశానికి ఆలస్యంగా వచ్చిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి లేటే, మీటింగ్‌కు కూడా ఆలస్యంగానే వస్తారా? అని చురకలు అంటించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మధుసుధనా చారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, పొన్నాల లక్ష్మయ్య, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## చంద్రబాబు విజన్.. వైఎస్ వేగం... రేవంత్ నెల రోజుల పాలన!

హైదరాబాద్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టి మంగళవారం (జనవరి 9) నాటికి సరిగ్గా నెల రోజులు పూర్తయ్యింది. సీఎంగానే కాకుండా టీపీసీసీ చీఫ్‌గా కూడా జోడు బాధ్యతలను జమిలిగా ఉంటే రేవంత్ సీఎంగా నెలరోజుల పాలనపై జనబాహుల్యంలో ప్రశంసలు వస్తున్నాయి. ఇక పొలిటికల్ సర్కిల్స్ లో అయితే ఆయన నెల రోజుల పాలన చూస్తే చంద్రబాబు దక్షత, వైఎస్ వేగం గుర్తుకు వస్తున్నాయన్న చర్చ.ముఖ్యంగా రేవంత్ రెడ్డి సహజ సిద్ధమైన దూకుడు ఎక్కడ తగ్గిన దాఖలాలు లేవు. అదే సమయంలో సంయమనంతో పార్టీలో అందరినీ కలుపుకుని వెళుతున్న తీరు పరిశీలకుల ప్రశంసలను అందిస్తోంది. అదీ కాకుండా ఈ నెల రోజులలో పార్టీలో ఎక్కడా రేవంత్ పట్ల చిన్న పాటి వ్యతిరేకత కూడా కనిపించలేదు. సరికదా రేవంత్ సర్కార్ సమష్టిగా ముందుకు సాగుతోందన్న భావన కలిగింది. రేవంత్ కేబినెట్ సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటోంది. అదే సమయంలో మంత్రులు స్వేచ్ఛగా స్వతంత్రంగా పని చేస్తున్నారు. సాధారణంగా గ్రూపు విభేదాలతో నిత్యం విమర్శలు, ప్రతివిమర్శలతో ఉండే కాంగ్రెస్ లో రేవంత్ సీఎం అయిన తరువాత సీన్ మారిపోయింది. విమర్శలు లేవు, విభేదాలు లేవు. ఎక్కడ చూసిన ఐకమత్యం, సమష్టితత్వం. ఆ కారణంగానే రేవంత్ నెల్లాల పాలన రాష్ట్ర ప్రగతి, పురోగతి, ప్రజా సంక్షేమ విషయాలలో సవ్యంగా ముందుకు వెడుతున్నదన్న భావన సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఇక పరిశీలకులు అయితే దూకుడు, సమన్వయం కలగలిసిన పరిణితి గలిగిన నేతగా రేవంత్ ఈ నెల రోజులలో తనను తాను ప్రోత్సహించారని అంటున్నారు. అసెంబ్లీలో తన ముఖం చూడడానికే ఇష్టపడని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సీఎంగా పగ్గాలు అందుకున్న వెంటనే రేవంత్ ఆస్పత్రికి వెళ్లి మరీ పరామర్శించారు. అదే సమయంలో కేసీఆర్ సర్కార్ అనితిని, అక్రమాలపై చట్టాల ప్రకారం చర్యలు తీసుకునే విధంగా దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేశారు. ఇక ఒంటి చేత్తో రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధకారంలోకి తీసుకువచ్చిన తనకు పోటీగా సీఎం పదవి కోసం చివరి వరకూ పోటీ పడిన సీనియర్లతో సమన్వయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్. రేవంత్.. తనతో సీఎం పదవికి పోటీ పడిన వారితో కలసి నడుస్తున్నారు. తన ఆలోచనలను వారితో పంచుకుంటున్నారు. సమష్టి నిర్ణయాలు తీసుకుంటున్నారు. సరిగ్గా ఈ




సందర్భంగానే వైఎస్ లోని వేగం, కలుపుగోలుతనం రేవంత్ లో కనిపిస్తున్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక పాలనకు సంబంధించిన అంశాల్లో.. సమీక్షలు, అధికారులతో భేటీలు- నిర్ణయాలు- మీడియాతో భేటీల విషయంలో చంద్రబాబులోని దక్షత తీసుకున్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో సచివాలయం ప్రజలకు ప్రవేశార్హత లేని ప్రదేశంగా ఉండేది. ఎమ్మెల్యేలకు సైతం నో ఎంట్రీ బోర్డులే దర్శనమిచ్చేవి ఇప్పుడు అవన్నీ తొలగిపోయాయి. అలాగే కేసీఆర్ హయంలో ప్రగతి భవన్ దొరల కోటలను తలపించేది. ఎవరికీ ప్రవేశం ఉండేది కాదు. అటువంటిది ఇప్పుడు ప్రగతి భవన్ ప్రజా భవనం అయిపోయింది. నిత్యం వందల సంఖ్యలో ప్రజలు అక్కడకు వస్తున్నారు. అర్జీలు ఇస్తున్నారు. సమస్యలు చెప్పుకుంటున్నారు. రేవంత్ నివాసం కూడా నిత్యం జనసందోహంతో కళకళలాడుతోంది. ప్రజలకు స్పష్టమైన తేడా. గడీల పాలన స్థానంలో ప్రజాస్వామ్య పాలన వచ్చిందన్న భావన ప్రజల్లో వ్యక్తం అవుతోంది. మొత్తంగా నెల రోజుల పాలనలో రేవంత్ కు అన్ని వర్గాల నుంచీ అంటే ప్రజల నుంచీ, పరిశీలకుల నుంచీ, మేధావుల నుంచీ కూడా మంచి మార్కులే పడ్డాయి. ఇదే ఒరవడిని రేవంత్ ముందు కూడా కొనసాగిస్తారని ఆశిద్దాం.

## కొడాలి నాని రెండు కాళ్లు విరగొట్టి పొయ్యిలో పెడతా..



అమరావతి,కొడాలి నాని కి పిచ్చి పట్టి ప్రేలాపనలు చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఇంఛార్జి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. విజయవాడలోని పశ్చిమ నియోజకవర్గం లో ఉన్న ఆయన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన చంద్రబాబు సభ గుడివాడలో విజయవంతం అవుతుందని అన్నారు. కొడాలి నాని గుడివాడ పిచ్చికుక్క అంటూ ఘాటుగా విమర్శించారు.కొడాలి నానికి రేబీస్ ఇంజెక్షన్లు చేయించాలి అని చాలా సార్లు చెప్పాను కానీ ఆ పార్టీ వాళ్లు వినిపించుకోవడం లేదన్నారు. పిచ్చి తగ్గించేందుకు కొడాలి నాని కి రేబీస్ ఇంజక్షన్లు కొరియర్ చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 18న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు గుడివాడలో సభ పెడుతున్నారనీ, ఊరంతా తిరుగుతానని కొడాలి నాని అంటున్నారని, గుడివాడ ప్రజలను ఏం చేస్తాడో అని ఇంజెక్షన్లు కొన్నానన్నారు. నా సొంత డబ్బులతో 5 రేబీస్ ఇంజెక్షన్లు కొని గుడివాడకు పార్శిల్ చేస్తున్నట్లు ప్రకటించారు. జనాల సేఫ్టీ కోసం ఇంజెక్షన్లు కొని కొడాలి నానికి పంపుతున్నట్లు తెలిపారు. డాక్టర్ సూచనలకు అనుగుణంగా ఈ ఇంజక్షన్లు తీసుకోవాలని సూచించారు. కొడాలి నాని రెండు కాళ్లు విరక్కొట్టి పొయ్యిలో పెడతారని ఇంకెప్పుడైనా చంద్రబాబును తిడితే తాటతీస్తానని హెచ్చరించారు. కొడాలి నానికి ఇంజెక్షన్లు చేయించాలని గుడివాడ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సారధి కేసిఆర్ అయితే%ొా%. కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ దీక్షలు పూనింది తానేనన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని ఆఫీసు లో బోర్డులపై మార్పుపై స్పందించిన బుద్దా వెంకన్న కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ పేటెంట్ రైట్స్ నావి, చంద్రబాబువి మాత్రమే అన్నారు.కనకదుర్గ ఫ్లైఓవర్ మేమే పెట్టామని బోర్డులు పెట్టుకుంటే%ొా% అదంతా అభూతకల్పనగా చెప్పారు. నానికి పంపించినట్లే మరో నలుగురైదుగురికి రేబిస్ ఇంజెక్షన్లు పంపాల్సి ఉ ఒదన్నారు. డబ్బులు టైట్ గా ఉన్నాయని చూసుకుని అందరికీ ఇంజక్షన్లు పంపిస్తానన్నారు. ఉషశ్రీ, శంకరనాయక్, కాపు రామచంద్రారెడ్డి, పార్థసారథి లాంటి బలహీన వర్గాలనే టార్గెట్ చేస్తున్నారనీ వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డిని విమర్శించారు. బలహీన వర్గాలు చంద్రబాబు కు కొమ్ము కాస్తున్నారని టిడిపిని చంద్రబాబుని టార్గెట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి బస్సు యాత్రలో మొత్తం రెడ్లే అనిపిస్తుంటే అది బీసీ యాత్ర ఎలా అవుతుందన్నారు. బీసీ వర్గానికి చెందిన నేతనని చంద్రబాబుకు బిసిలు కమిట్మెంట్ గా ఉంటారని సార్వత్రిక ఎన్నికల్లో మూకుమ్మడిగా బీసీ ఓట్లన్నీ తెదేపాకే పడతాయన్నారు.

## ఎంపి సీట్ల కోసం బిజెపి పక్కా వ్యూహం

హైదరాబాద్,జనవరి10:పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ అగ్రనేతలు మెజార్టీ సీట్లు సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ అంతుచిక్కని వ్యూహంతో ముందుకు వెళ్లనున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణలో మెజారిటీ ఎంపీ సీట్లు గెలుచుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. పదిహేడు స్థానాలకు ఇంచార్జిలను ప్రకటించి ఎన్నికల శంఖారావం మోగించిన కమల సేన వ్యూహం పై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. పార్లమెంట్‌లో పది స్థానాలు పక్కాగా గెలవాలి అని టార్గెట్ పెట్టుకున్న బీజేపీ దానికి అనుగుణంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఇంచార్జిల అంశాన్ని బీజేపీ పెద్దలు చాల కీలకంగా తీసుకున్నారు. కాంగ్రెస అధికారంలో ఉండండతో పాటు, విపక్ష బిఆర్ఎస్ కూడా పోటీని తట్టుకుని ఎంపి సీట్లను గెల్చుకునే వ్యూహాలను అమలు చేయాలని చూస్తోంది. ప్రధానంగా అయోధ్యతో పాటు పలు జాతీయ అంశాలపై ఫోకస్ పెడుతోంది. అలాగే కాంగ్రెస్‌పైనా అప్పుడే విమర్శలను ఎక్కుపెడుతోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పగించింది. అయితే 17 ఎంపీలకు ఇంచార్జిలను నియమించిన విధానం చూస్తే ఇంచార్జీలే అభ్యర్థులు అవ్వనున్నారా అనే అనుమనాం కూడా వస్తోంది. అన్ని సీట్లలో కాకపోయినా కొన్ని స్థానాల్లోనైనా ఇంచార్జిలకు సీట్లు ఇస్తారా అనే చర్చ పార్టీలో జోరందుకుంది. ఇక ఎంపీ స్థానానికి కూడా పార్టీలో డిమాండ్ నెలకొంది. ఒక్కో సీట్ కోసం ఏకంగా ముగ్గురు నుంచి నలుగురు ఆశావాహులు ఢిల్లీ స్థాయి నుంచి పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సిట్టింగ్ ఎంపీలతో పాటు సీనియర్ నాయకులు కూడా సీట్ల కోసం పోటీ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలతో పాటు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఎంపీ లక్ష్మణ్ కూడా ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారికి బాధ్యతలు ఇవ్వడం వల్ల ఉపయోగం ఉంటుందని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా తాము అవలంబించిన గెలుపు వ్యూహాన్ని ఎంపీ ఎన్నికల్లో ఉపయోగిస్తారన్న ఆలోచలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ప్రచారంతో పాటు పోల్ మేనేజ్ మెంట్ పక్కాగా




ఉంటుందని బీజేపీ ముఖ్య నాయకులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే వారికి ఇంచార్జి బాధ్యతతలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గెలిచిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో పాటు మాజీలు అందరికీ తమ సొంత పార్లమెంట్ నియోజవర్గ బాధ్యతలు అప్పటించారు. దీనివల్ల అసెంబ్లీ నియోజక వర్గాలను ప్రభావితం చెయ్యడంతో పాటు పక్క నియోజవర్గాలను కూడా కోఆర్డినేట్ చేసుకోవచ్చునేది పార్టీ అగ్ర నేతల వ్యూహంగా తెలుస్తోంది. నాలుగు సీట్లను గతంలో గెల్చుకోగా మోడీ ఛరిష్మాతో మరో 8 సీట్లను ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. అయోధ్య అంశాన్ని బాగా ప్రచారం చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇదే తమను గట్టెక్కించగలదని నేతలు భావిస్తున్నారు.

### పశ్చిమలో కోడిపందాలపై నీలినీడలు

భీమవరం,ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగ అంటేనే కోడిపందాలు. ఈ పండుగ సందర్భంగా దాదాపు ఆ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కోడిపందాలు నిర్వహిస్తారు. అయితే ఈసారి పశ్చిమగోదావరి జిల్లాలో కోడిపందాల నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నాయి. జిల్లాలో కోడిపందాలు నిర్వహించకూడదని అక్కడి పోలీసులు ఆదేశాలు జారీచేశారు. ఆదేశాలు మీరిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతేగాక పందాల నిర్వహణ కోసం ఇప్పటికే సిద్ధం చేసిన కోడిపందాల బరులను పోలీసులు ధ్వంసం చేశారు.

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా ఆమోదం..



హైదరాబాద్,టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్థన్ రెడ్డి సహా మరో నలుగురు సభ్యుల రాజీనామాను గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదించారు. గతేడాది డిసెంబర్ లో టీఎస్‌పీఎస్ చైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేశారు. చైర్మన్, సభ్యుల రాజీనామాలు చేసి నెల రోజులు గడుస్తున్నా.. గవర్నర్ వాటిని ఇంత వరకు ఆమోదించడం లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గవర్నర్ కు లేఖ రాశారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ లేకపోవడంతో ఉద్యోగాల భర్తీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నామని లేఖలో పేర్కొన్నారు. దీంతో వారి రాజీనామాలకు గవర్నర్ ఆమోదం తెలిపారు.టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 సహా పలు ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు, గ్రూప్ - 2 వాయిదాలు వంటి నిర్ణయాలతో నిరుద్యోగుల్లో అసంతృప్తి నెలకొంది. పోలీసు కేసులు, వివాదాలతో టీఎస్‌పీఎస్సీ ప్రతిష్ఠ దిగజారిపోయింది. రాజీనామా చేయాలన్న డిమాండ్లతో ఛైర్మన్ సహా ఇతర సభ్యులు రాజీనామా చేశారు. అయితే గవర్నర్ వాటిని ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారు. దీంతో ఉద్యోగాల భర్తీకి ఆటంకం ఏర్పడింది. తాజా నిర్ణయంతో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ లభించినట్లైంది.

## చంద్రబాబుకు ఊరట..మూడు కేసుల్లోనూ ముందస్తు బెయిల్..

అమరావతి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉన్నత న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. ఐఆర్ఆర్, మద్యం, ఇసుక కేసుల్లో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కేసులపై మీడియాతో మాట్లాడొద్దని హైకోర్టు ఆదేశించింది.ఇన్నర్ రింగ్‌రోడ్డు (ఐఆర్ఆర్), ఇసుక, మద్యం వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయంటూ ఏపీ సీఐడీ చంద్రబాబుపై కేసులు నమోదు చేసింది. వీటిపై ముందస్తు బెయిల్ కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో చంద్రబాబు 3 పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటికే వాదనలు ముగిసిన నేపథ్యంలో హైకోర్టు నేడు తన నిర్ణయాన్ని ప్రకటించింది.



## సంపాదకీయం

**గురువారం 11-01-2024**

# బిజెపి, బిఆర్ఎస్ ఉమ్మడి వ్యూహం !

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక..ముగియక ముందు ప్రజలకు మాత్రం ఒకటి బాగా అర్థమయ్యింది. అదేంటంటే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని. ఇప్పుడు అవే సంకేతాలు కొనసాగిస్తున్నారు. ఈ రెండు పార్టీలు కలసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడమో లేదా..కలసి అవగాహనతో ముందుకు వెళ్లడమో చేస్తాయని ప్రచారం సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణాది నుంచి అత్యధిక సీట్లు సాధించాలని బిజెపి పట్టుదలగా ఉంది. తెలంగాణలో గత ఎన్నికల్లో నాలుగు సీట్లు దక్కాయి. ఇప్పుడు పరిస్థితుల్లో ఆ నాలుగు దక్కుతాయా అన్నది అనుమానంగా ఉంది. ఎందుకంటే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురు బిజెపి ఎంపిలు ఓటమి పాలయ్యారు. ఈ క్రమంలో నాలుగు దక్కడం కష్టంగానే ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. ఎపిలో ఒక్కటంటే ఒక్కసీటు లేదు. అక్కడా కనీసం ఒకటిరెండు సీట్లయినా సాధించాలన్న పట్టుదల తో ఉంది. ఈ క్రమంలో పొత్తులుంటేనే గెలుస్తారు. మరోవైపు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దూకుడుమీదుంది. ప్రజల్లో మంచి మార్కులు కొట్టేస్తోంది. ఒక్కో హామీని చక్కబెట్టుకుంటూనే.. గత ప్రభుత్వ అవినీతిని తవ్వి తీస్తోంది. దీనిపై విపక్ష బిఆర్ఎస్, బిజెపుల స్పందన చూస్తుంటే..ఈ రెండు పార్టీల మధ్య అవగాహనను అర్థం చేసుకోవచ్చు. అధికారం కోల్పోయిన అక్కసులో బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. అలాగే పరోక్షంగా బిఆర్ఎస్‌ను సమర్థిస్తూ బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి ఈ రెండు పార్టీలు ఒక్కటేనని, వాటి మధ్య అవగాహన ఉందన్న ప్రచారం బలంగా సాగుతోంది. మరోమారు ప్రధానిగా మోడీ అధికారం దక్కించుకోవాలన్నా..బిజెపి కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టాలన్నా ఎక్కువ ఎంపి సీట్లు దక్షిణాది నుంచి దక్కించుకోవాల్సి ఉంటుంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. తమిళనాడులో డిఎంకె, కేరళలో ఎల్‌డిఎఫ్ అధికారంలో ఉంది. ఎపిలో వైసిపి ఉంది. వైసిపితోనూ ఇపపటి వరకు అవగాహన ఉంది. నిజానికి తెలంగాణలోనే బిజెపి బలంగా ఉంది. కానీ మొన్నటి ఎన్నికల్లో వేసిన తప్పటడుగు వల్ల ఇప్పుడు బిజెపికి అంతగా పట్టులేకుండా పోయింది. ఒకవేళ బిఆర్ఎస్‌తో అంట కాగితే నాలుగు కాదుకదా ఒక్క సీటు కూడా రాదన్న విశ్లేషణలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన వ్యూహాలు ఉన్నాయి. అత్యధిక సీట్లు గెలిపించుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నారు. అందుకే అధికారంలో ఉన్నందున కాంగ్రెస్‌ను కట్టడి చేయడానికి బీఆర్ఎస్, బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. విడివిడిగా చేస్తే కాంగ్రెస్‌దే పైచేయి అవుతుందని అనుకుంటు న్నారు. కలసికట్టుగా చేస్తే.. కాంగ్రెస్‌ను తక్కువ స్థానాలకే పరిమితం చేయవచ్చన్న ఆలోచన కూడా ఉన్నట్లు ఉంది. అయితే కలసి పోటీ చేస్తే లాభం కన్నా బిజెపికి నష్టమే ఎక్కువని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. అలా జరిగితే బిఆర్ఎస్ పాపాలను బిజెపి సమర్థించినట్లుగా అవుతుంది. అప్పుడు కాంగ్రెస్ మరింత వాడిగా ఈ రెండు పార్టీల వ్యవహారాన్ని ప్రజల్లో తూర్పారబట్టే అవకాశం ఉంటుంది. బలహీనంగా ఉన్న చోట్ల ప్రాంతీయ పార్టీలను కలుపుకోవడం బీజేపీ వ్యూహం. ఎపిలోనూ జనసేన, టిడిపిలతో కలసి పోవడం ద్వారా కొన్ని ఎంపి సీట్లు గెలుచుకోవాలన్న ప్లాన్ చేస్తున్నారు. బీజేపీ అధిష్ఠానం లోక్‌సభ ఎన్నికల్లో బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నది. ఒకటి ఎన్నడూ గెలువని స్థానాలను దక్కించు కోవడం. రెండోది కాంగ్రెస్ పక్కాగా గెలిచే చోట తమకు అవకాశం లేకపోతే ప్రాంతీయపార్టీలను కలుపుకుని అక్కడ కాంగ్రెస్ గెలువకుండా చూడటం. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉన్న చోట బిఆర్ఎస్‌ను సమర్థించడం కోసం ప్రయత్నాలు చేస్తుందన్న ప్రచారం కూడా ఉంది. నిజానికి అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్య. పార్లమెంటులో గణనీయంగా సీట్లు గెలిస్తేనే బిఆర్ఎస్ మనుగడ సాధ్యం. ఓటమి తర్వాత పార్టీ క్యాడర్ నిరాశ నిస్పృహలో ఉన్నది. పార్టీని నిలబెట్టుకోవడం పెద్ద సమస్య అన్నది బీఆర్ఎస్ ముఖ్య నేతల్లో ఉన్న ఆందోళన. ఎందుకంటే నేతలు మెల్లగా జారుకుంటున్నారు. నల్లగొండ మున్సిపాలిటీ జారిపోయింది. అవినీతి కేసులు తరుముకుని వస్తున్నాయి. అందుకే కేటీఆర్ స్వయంగా బీజేపీతో పొత్తుల కోసం సంప్రదింపులు ప్రారంభించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకపోతే అధికారం కోల్పోవడాన్ని కెటిఆర్ జీర్ణించుకోలేక పోతున్నారు. కాంగ్రెస్ బొటా బొటి మెజార్టీతో ఉందని ..దాన్ఇన ఎలాగైనా దెబ్బతీయవచ్చన్న దురాలోచనలో ఉన్నట్లు వారి ప్రసంగాల ను, విమర్శలను బట్టి అర్థం అవుతోంది. బీఆర్ఎస్ ఇప్పుడు ఏకపక్షంగా లోక్‌సభ సీట్లను గెల్చుకునే అవకాశం లేదు. మొన్నటి ఫలితాల ప్రకారం చూసినా రెండు,మూడు సీట్లు గెల్చుకోవడం కూడా కష్టమే. లోక్‌సభ ఎన్నికల నాటికి పరిస్థితి మరింత దిగజారి.. కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్యే పోరుగా మారినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. అందుకే ఏదో బిజెపితో కలవాలనేది బీఆర్ఎస్ ఆలోచనగా ఉన్నట్లుగా ప్రచారం సాగుతోంది. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతున్న రాజకీయ పరిణామాలు, బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలు జాగ్రత్తగా గమనిస్తే రెండుపార్టీల టార్గెట్ కాంగ్రెస్ పార్టీనే అన్నది స్పష్టమవుతున్నది. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు, శాశ్వత మిత్రులు ఉండరు అన్నది నానుడి. లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండుపార్టీలకు ఉమ్మడి శత్రువు కాంగ్రెస్ పార్టీనే. అందుకే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలుపును అడ్డుకోవడానికి ఈ రెండు పార్టీలు ప్రయత్నిస్తా యనడంలో సందేహం లేదు. అయితే నేరుగా పొత్తులు పెట్టుకుంటే.. రెండు పార్టీలు నష్టపోతాయి. పరోక్షంగా సహకరించుకుంటే.. ఫలితాలు అనుకున్నట్లుగా వస్తాయన్న నమ్మకం కూడా లేదు. కనుక కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టేందుకు అవసరమైన వ్యూహంలో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. ఇందులో భాగంగానే ఎపిలో కూడా బిజెపి పొత్తులకు తహతహలాడుతోంది. అక్కడ జనసేన, టిడిపి కూటమిలతో కలిసి పోవడం ద్వారా ఎంపి సీట్లు గెలుచుకోవాలని ఆశిస్తోంది.

# నేలాఖరులోగా పదవుల పందేరం?

హైదరాబాద్: ఈ నెలాఖరుగా నామినేటెడ్ పోస్టులు, డైరెక్టర్ పోస్టులు, 33 జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మన్లు, సభ్యుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమైంది. ముందస్తుగా చైర్మన్ పోస్టులను భర్తీ నిర్ణయించిన నేపథ్యంలో సిఎం ఆ దిశగా ప్రణాళికలు రూపొందించారు. సంక్రాంతిలోపు 20 నుంచి 25 మందికి నామినేటెడ్ పోస్టులు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. మిగిలిన వారిని మీఖరులోగా ఈ పోస్టుల్లో నియమించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. వచ్చేనెలలోపు ఎన్నికల కోడ్ అవకాశం ఉం డడం, లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో సీట్లను గెలుచుకోవాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాణి ఆశావహులు, అసంతృప్తులు, టికెట్లను త్యాగం చేసిన వారిని ఈ పోస్టుల్లో నియమిస్తే పార్టీకి మేలు జరగడంతో పాటు రానున్న ఎన్నికల్లోనూ అధికసీట్లను గెలుచుకోవచ్చని తెలిసింది.

ముగ్గురు లేదా నలుగురు

ఉమ్మడి జిల్లాల వారిగా ఒక్కో జిల్లాకు ముగ్గురు లేదా నలుగురు చొప్పున కనీసం 25 నుంచి 30 మందికి ఈ పోస్టులు అందించారు. దీనికి సంబంధించిన కసరత్తు ఇప్పటికే మొదలు పెట్టినట్టుగా తెలిసింది. ఇన్ ఛార్జ్ మంత్రుల నామినేటెడ్ పదవుల అభ్యర్థుల జాబితాను ఇప్పటికే టిపిసిసి కూడా సేకరించింది. ఆ జాబితాలోని పేర్లను వడబోసి ప్రభుత్వానికి సింగిల్ నేమ్ తో జాబితా పంపనుంది. సిఎం, కేబినెట్ మంత్రుల నిర్ణయం కార్పొరేషన్‌తో చైర్మన్‌లను ఎంపిక చేయాలన్నారు.

లీడర్లు, కార్యకర్తల్లోనూ భరోసా

సంక్రాంతిలో కొన్ని నామినేటెడ్ పదవులు నింపితే సెకండ్ కేడర్, క్షేత్రస్థాయి లీడర్లలో కొంత జోష్ వస్తుందనేది పార్టీ విశ్వాసం. చైర్మన్ పదవులు ఇవ్వడం వలన ఆయా నేతలు ఉత్సాహంగా పనిచేయకుండా, అనుచరులనూ ప్రోత్సహిస్తూ పార్టీ విజయానికి ఉత్సాహంగా కృషి చేస్తారని టిపిసిసి ఆశిస్తోంది. పైగా నామినేటెడ్ పదవుల ప్రకటన మొదలైతే లీడర్లు, కార్యకర్తల్లోనూ పార్టీపై భరోసా పెరుగుతుందని సిఎం భావించిన నేపథ్యంలో సంక్రాంతి లోపు నామినేటెడ్ పదవుల జోష్ మొదలు.

గవర్నర్ కోటా ఎంఎల్‌సి అభ్యర్థులు వీరే..

గవర్నర్ కోటా ఎంఎల్‌సిలకు సంబంధించి అభ్యర్థుల ఖరారులో ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డికి ఒక స్పష్టతతో ఉన్నట్లు సమాచారం. వాటిలో ఒకటి టిజేఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్, మరో స్థానం కోసం అందెశ్రీ పేరు పరిశీలనలో ఉంది. పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి తీన్మార్ మల్లన్న పేరు పరిశీలనలో ఉంది. రెండు ఎంఎల్‌ఎల కోట ఎంఎల్‌సి స్థానాలకు అద్దంకి దయాకర్, చిన్నారెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, సంపత్, మధుయాష్కీగౌడ్, షబ్బీర్ అలీ, ఫిరోజ్‌ఖాన్, అజారుద్దీన్ వంటి వారి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మంత్రివర్గ విస్తరణను లోక్‌సభ ఎన్నికల్లోనే రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారని మంత్రివర్గంలోకి తీసుకునే వారికే ఎంఎల్‌ఎల కోట ఎంఎల్‌సిలుగా అవకాశం కల్పించినట్లు తెలిసింది.

దేవాలయాల పాలకమండళ్ల నియామకం..

రాష్ట్రంలో 54కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లను, 33 జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మన్లు, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. దీంతో ఇప్పుడు ఈ పదవులను భర్తీ చేయనున్న కాంగ్రెస్ ఆశావహులు వాటిపై భారీ ఆశలు పెట్టుకున్నారు. వీటితో పాటు యాదాద్రి సహా రాష్ట్రంలోని పలు దేవాలయాలకు పాలక మండళ్లను కూడా నియమించాల్సి ఉంది. దేవాలయ పాలక మండళ్ల భర్తీ ద్వారా కూడా మరికొందరికి పదవుల భాగ్యం దక్కనుంది. రాష్ట్రంలో భద్రాచలం



సీతా రామచంద్ర స్వామి, మేములవాడ శ్రీరాజేశ్వర స్వామి, యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి, బానర జ్ఞాన సరస్వతి, కీసరగుట్ట క్షీరరామలింగేశ్వరస్వామి, ఉజ్జయిని మహంకాళి, సమ్మక్క సారలమ్మ, కొమురవెల్లి మల్లికార్జున, కురవి వీరభద్రస్వామితో పాటు ప్రముఖ ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహులు.

ఎంఎల్‌సి టికెట్ కోసం భారీ క్యూ

నామినేటెడ్ పోస్టులతో పాటు రెండు గవర్నర్ కోటా రెండు ఎంఎల్‌సిలు, రెండు ఎంఎల్‌ఎ కోట ఎంఎల్‌సిలు, ఒక పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానం కోసం ఆశావహులు సిఎం రేవంత్ దగ్గరకు క్యూ కడుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి అధిష్టానంతో చర్చించిన రేవంత్‌రెడ్డి ఎంఎల్‌సి అభ్యర్థుల ఎంపికపై కూడా పూర్తిస్థాయి గుర్తింపు ఉన్నట్లు తెలిసింది. ముఖ్యంగా కార్పొరేషన చైర్మన్ల కోసం సొంత పార్టీలో ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో ఆయన పూర్తి అధిష్టానానికి ఈ నివేదన చేరవేస్తున్నట్లు తెలిసింది.

మార్కెట్ కమిటీ పాలక మండళ్లు సైతం

%అలాగే మార్కెట్ కమిటీ పాలక మండళ్లను కూడా భర్తీ చేయాల్సి ఉంది. రైతు సమన్వయ సమితి రాష్ట్ర, జిల్లా అధ్యక్షులను నియమించాల్సి ఉంది. రైతు సమితిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందో లేదోనన్న దానిపై స్పష్టత లేదు. ఇకపోతే రెండేళ్ల కాలపరిమితితో చైర్మన్ పదవితో పాటు డైరక్టర్ పోస్టులను భర్తీ చేసిన పక్షంలో ఐదేళ్ల ప్రభుత్వ హాయంలో రెండు దఫాలుగా రెండు పాలక వర్గాలకు అవకాశం కల్పించడం సాధ్యమవుతుంది. ఈ నేపథ్యంలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీని త్వరితగతిన పూర్తి చేసి పార్టీ నాయకులను సంతృప్తిపరిచారు.

ఈ నెలాఖరులోగా సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి

జనవరి 31వ తేదీతో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుంది. పంచాయతీ ఎన్నికలను లోక్‌సభ ఎన్నికలకు ముందు నిర్వహించారా లేక పర్సన్ ఇన్‌చార్జీలుగా సర్పంచ్‌లకు అవకాశమిస్తారా లేక స్పెషల్ ఆఫీసర్ల పాలన నడిపిస్తారా అన్నది తేలాల్సి ఉంది. పంచాయతీ ఎన్నికలు జరిగేలోపు లోక్‌సభ ఎన్నికలు రానున్నాయి. ఆ వెంటనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వీటితో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికలు, డిసిసిబి చైర్మన్ ఎన్నికలు, చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఆయా ఎన్నికల్లో నెగ్గాలంటే ఒకవైపు పాలన పరంగా ప్రభుత్వం సముచిత నిర్ణయాలు తీసుకోవడంతో పాటు ఇంకోవైపు పార్టీ కోణంలో పదవుల సర్దుబాటు, ఆయా ఎన్నికల అభ్యర్థుల ఎంపిక సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. అన్ని పరిగణలోకి తీసుకొని పదవుల పంపకంపై సిఎం రేవంత్ దృష్టి సారించారు.

# తప్పుల తడకగా ఓటర్ల జాబితా

విజయవాడ,ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ జాబితాలో తప్పులు ఉన్నాయని వాటిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా రాష్ట్ర అధికారులు పట్టించుకోలేదని ఎన్నిక సంఘానికి టీడీపీ, జనసేన అధినేతలు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం ఈసీతో సమావేశమైన చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్యలు తీసుకోవాలని జాబితా సరిచేయాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు... రాష్ట్రంలోని ఓటర్ల లిస్టులో జరుగుతున్న అక్రమాలు, ఎన్నికల సిబ్బంది నియామకంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తెలంగాణలో ఎన్నికలు జరిగినట్టు కూడా పక్కాగా జరిగాయి. ఇక్కడ కూడా అలాంటి ప్రయత్నాలు చేయాలని సూచించారు. అన్నింటినీ విన్న ఈసీ సభ్యులు... ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా పని చేస్తామన్నారు. అవసరమైతే సెంట్రల్ పోలీసు అబ్జర్వర్‌లను పంపించారని చంద్రబాబు రిక్వస్ట్ పెట్టారు. ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు మానిటర్ చేయాల్సి ఉందని ఒక్క దొంగ ఓటు ఉన్న ఈసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కోర్టుకైనా వెళ్లి తప్పు చేస్తే వారికి శిక్ష పడే వరకు నిద్రపోమన్నారు. ఈసీ సభ్యులు రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చేలా మాట్లాడారని అన్నారు. కచ్చితంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపినట్టు వివరించారు. అన్ని విషయాలు చాలా స్పష్టంగా వివరించామని... తమ వాదనను సుదీర్ఘంగా వివరించామన్నారు. అన్నింటికి రుజువులు ఇచ్చామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఇక్కడ వైసీపీ నేతలు, ప్రభుత్వం చేస్తోందని ఫిర్యాదు చేశామన్నారు చంద్రబాబు. తమపై, తమ కార్యకర్తలపై అనవసరమైన కేసులు పెట్టి వేధిస్తున్న విషయాన్ని కూడా ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల్లో పని చేయకుండా ముందస్తుగా ఇలాంటి కుట్ర చేస్తున్న విషయాన్న వివరించామన్నారు. పార్టీలతో సంప్రదాయబద్ధంగా ఎన్నికల్లో పని చేస్తున్న వ్యవస్థలను కూడా నాశనం చేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు చంద్రబాబు. ఇన్నాళ్లూ ప్రజలకు అన్యాయం చేస్తూ వచ్చన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల్లో వ్యతిరేకత చూసి ఓట్లు తొలగించే కుయుక్తులకు సిద్ధమైందన్నారు. ఉన్న ఓట్లు తీసేసి దొంగ ఓట్లు చేసేందుకు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేస్తోంది వివరించినట్టు తెలిపారు. వీటికి ఉదాహరణగా చంద్రగిరిలో ఫామ్ 6 కింద లక్షా 15 వేలు ఓట్లు చేర్చే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇందులో 33 వేల ఓట్లు చేర్చేందుకు కిందిస్థాయి సిబ్బంది ఓకే చెప్పేశారని తెలిపారు. వీటిని రుజువులతో ఈసీకి ఇచ్చినట్టు పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ అరాచకాలకు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పని చేయలేక కేంద్ర భద్రత అడిగిన విషాయన్ని ఎన్నికల సంఘం దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. పోలింగ్ విధుల కోసం దేశవ్యాప్తంగా టీచర్స్‌ను, ప్రభుత్వ ఉద్యోగులను నియమిస్తుంటారని ఇక్కడ మాత్రం సొంత మనుషులను నియమిస్తున్నారని తెలిపారు. తను ఎంపిక చేసుకున్న సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో ఎన్నికల తంతు నిర్వహించాలనే పన్నాగానికి సిద్ధమైనట్టు వివరించారు. బీఎల్‌వోలుగా ఉపాధ్యాయులు, ప్రభుత్వాధికారులు నియమించేవాళ్లని చంద్రబాబు గుర్తు చేశారు. అలాంటి అప్పుడు తప్పులు చాలా తక్కువ జరిగేవని... తప్పులు జరిగే చర్యలు తీసుకుంటారనే భయంతో వాళ్లంతా పర్ఫెక్ట్‌గా పని చేసే వాళ్లను తెలిపారు. ఇప్పుడు మాత్రం బీఎల్‌వోలుగా మహిళా పోలీసులను నియమించారని పేర్కొన్నారు. 83 నియోజకవర్గాల్లో మహిళా పోలీసులే బీఎల్‌వోలుగా ఉన్నారని తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో కలెక్టర్లతోపాటు ప్రభుత్వ సిబ్బంది పాల్గొంటున్నారని అందరూ క్యాంపెయిన్ చేస్తున్నారని వివరించారు. టీడీపీ, జనసేన నేతలపై ఆరేడు వేల కేసులు పెట్టారని చంద్రబాబు తెలిపారు. ఒక్క పుంగనూరులోనే 250 మందిపై కేసులు ఉన్నాయి వీరిలో 200 మంది జైలుకు వెళ్లి వచ్చారన్నారు. ఇప్పుడ బైండ్ ఓవర్ కేసులు పెడుతున్నారు. ఎలక్షన్‌లో ఎవరూ పని చేయకుండా చేస్తున్నారన్నారు. ఇది జరిగితే ప్రజాస్వామ్య ఖూనీ అయిపోయినట్టేనన్నారు. హైదరాబాద్‌లో ఓటు వేసిన వాళ్లు ఇతర ప్రాంతాల్లో ఓటు వేసిన వాళ్లు ఏపీలో ఓటు వేస్తారన్న ఆరోపణలపై చంద్రబాబు స్పందించారు. రెండు చోట్ల ఓటు వేయడం తప్పని అలాగని అక్కడ ఓటు వేయకుండా ఉన్న వారికి అవకాశం ఇవ్వకపోవడం కూడా తప్పే అన్నారు. ఇలాంటి ఆరోపణలు ఎన్నైనా చేయవచ్చని.. అయితే ఓటు వేసినప్పుడు నోటీసు ఇచ్చి చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతే కానీ నేరుగా డిలీట్ చేయడం తప్పని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘ చేయాల్సిన పనిని వైసీపీ ఎలా చేస్తుందని విమర్శించారు. వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వాళ్లు ఇక్కడకు వచ్చి ఓటు వేయకూడదా... అక్కడ వేయకుండా ఇక్కడ వేస్తే తప్పేంటని నిలదీశారు.

# పందెం కోళ్లను ఆపగలమా?



విజయవాడ, ఏటా సంక్రాంతి పండగకు ముందు కోడిపందాలపై వివాదం చెలరేగు తూనే ఉంది. తమిళనాట జల్లికట్టు... మనదగ్గర కోడిపందాలు వివాదం సృష్టిస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ యేడు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందేలకు అడ్డుకట్ట వేయాల్సిందే అన్న అభిప్రాయాలు ఉన్నాయి. సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహించరాదని హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా ఆదేశాలు ఉంటాయని అంటున్నారు. తమిళనాట జల్లికట్టుకు లేని ఆంక్షలు కోడి పందాలకు ఎందుకని కొందరు వాదిస్తున్నారు. అసలు పందేలు ఉంటాయా ఉండవా అన్న సందేహం మరోమారు తెరపైకి వచ్చింది.అయితే కోనసీమ వాసులను ఎవరిని అడిగినా కోడిపందెం లేనిదే సంక్రాంతి లేదంటారు. కోడిపందాల మజా అంటేనే పండగ అంటారు. తమిళనాడు వాసులకు జల్లికట్టు కూడా అలాంటిదే. గతంలో జల్లికట్టుకు సంబంధించి ఎంత రాద్ధాంతం జరిగిందో ప్రజలు మరచిపోయి ఉండరు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేల నిర్వహణ విషయమై ఏటా ఎవరో ఒకరు కోర్టుకు పోవడం దానిపై ఉత్తర్వులు తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. ఈ ఏడాది పరిస్థితులు ఎలా ఉంటాయో అన్నది ఇప్పుడు అందరిలో ఆందోళన కలిగిస్తోంది. ఏటా కోడి పందేలు ఒక మెగా ఈవెంట్ లా మారిపోతున్నాయి. పందేలు నిర్వహిస్తున్న ప్రాంగణం అంతా బస్సులు, కార్లతో నిండిపోవడం చూస్తే, ఎంత పెద్దఎత్తున పందేలు నిర్వహిస్తున్నారో అర్థం అవుతుంది. ఏటా జరుగుతున్న తంతును గమనిస్తే పెద్ద ఎత్తున కోడిపందాల నిర్వహిస్తున్నారని అర్థం చేసుకోవచ్చు. కోడి పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాలపై అధికారులు దాడులు చేయడం కూడా ఏటా పరిపాటి వ్యవహారంగానే సాగుతోంది. బరులు లేకుండా కత్తి కట్టకుండా పందాలు నిర్వహించుకుంటే అభ్యంతరం లేదని గతంలో ఆదేశాలు కూడా వచ్చాయి. ఇదంతా మామూలే అన్న ధరోణిలో ఛోటామోటా నేతలు ఉన్నారు. అందుకే సంక్రాంతి కోడి కోసం ఎవరి ఏర్పాట్లలో వారున్నారు. ఎవరికి వారు సర్దుకు చెప్పుకుని పందెం కోళ్లను రెడీ చేస్తున్నారు. అందుకే సంక్రాంతి పందెం కోడి కూయబోతోంది. మరోవైపు పందాలపై ఇప్పటి నుంచే నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. ముందస్తు అరెస్టులు చేస్తామని అంటున్నారు. పందాలు నిర్వహించవద్దంటూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కోడి పందేల నిర్వాహకులు మాత్రం ఇప్పటికే అన్ని ప్రాంతాల్లోనూ వీటి నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా డెల్టా, మెట్ట ప్రాంతాల్లోని నిర్వాహకులు పైరవీలు ప్రారంభించారు. సంక్రాంతి పండగ సందర్భగా జరిగే కోడిపందాలకు పశ్చిమ పెట్టింది పేరు. ఇక్కడ ఎన్ని అవాంతరాలు ఉన్నా పందాలు జరిగి తీరాల్సిందే అన్న రీతిలో సాగుతున్నారు. కోర్టు ఆంక్షలు ఉన్నా, పోలీసుల నిఘా పెరిగినా బరులు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో బరులను సిద్ధం చేస్తున్నారు. ఓ పక్క పోలీసు యంత్రాంగం హెచ్చరికలు చేస్తున్నా.. మరోపక్క నిర్వాహ కులు బహిరంగం గానే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సంక్రాంతి మూడు రోజులు 13 వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో లాడ్జిలు నిండిపోతాయి. గతేడాది కోడి పందాలు నిలువరించేందుకు భోగి పండుగ రోజు పోలీసులు విశ్వ ప్రయత్నం చేసినా చివరకు రాజకీయ నాయకుల ప్రభావం ముందు నిలవలేక చేతులెత్తేశారు. ఈ ఏడాది కూడా అదే జరుగుతుందనే ప్రయత్నాల్లో పందెంరాయుళ్లు ఉన్నారు. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ప్రత్యేకంగా కోళ్లను పెంచి వాటికి ప్రత్యేక తర్ఫీదునిస్తున్నారు. సంక్రాంతి సంప్రదాయం ముసుగులో కోడిపందేలు నిర్వహించే ప్రాంతాల్లో కోడి పందేలు లేకపోతే పండగ సరదా ఏముందన్న వాదన ఉంది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా భోగి రోజు మాత్రం కోడికి కత్తి కట్టాల్సిందే. ఇతర జిల్లాల నుంచి వచ్చే పందేగాళ్లకు తగిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు చేరవేస్తున్నారని తెలుస్తోంది. ఆయాచోట్ల బరులను లోపాయకారిగా సిద్ధం చేస్తున్నారు. రాజకీయ నేతల అండదండలతో నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల్లోని పలు గ్రామాల్లో కోడిపందేలు ఆడించేందుకు స్థానిక నాయకులు వేగంగా తమ ప్రయత్నాలు ప్రారంభించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకట్ట వేస్తుందో చూడాలి.

# బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు సహకరిస్తా

హైదరాబాద్, బిల్ట్ ఫ్యాక్టరీ పారిశ్రామిక యూనిట్ల పునరుద్ధరణకు అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లాలోని మంగపేట మండలం కమలాపురం పేపర్ ఫ్యాక్టరీ 2014లో కొన్ని కారణాలవల్ల మూతపడింది. దానిని పునరుద్ధరించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పెంచడానికి, ఉపాధిని కల్పించడానికి ములుగు జిల్లాకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కమలాపురంలోని బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఐటీసీ కంపెనీకి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ప్రముఖ కూల్ డ్రింక్స్ తయారీ కంపెనీ హిందుస్థాన్ కోకా కోలా బెవెరేజెస్ ముందు కొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల బృందం సోమవారం భేటీ అయ్యింది. కోకా కోలా రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు రూ. 3వేలకోట్లకుపైగా పెట్టుబడులు పెట్టింది. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో గ్రీన్ ఫీల్డ్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణంలో ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులతో పాటు సామాజిక అభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందని, అందుకు తగిన విధంగా ప్రాజెక్టులను విస్తరిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. అయితే, పెట్టుబడులకు రక్షణ కల్పించడంతో పాటు పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తగినంత సహాయ సహకారాలు అందిస్తామని సీఎం కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానం అమల్లో ఉంటుందని చెప్పారు. హిందుస్థాన్ కోకా కోలా బెవెరేజెస్ పబ్లిక్ అఫ్ఫర్స్ చీఫ్ హిమాన్షు ప్రియదర్శినితో పాటు పలువురు కంపెనీ ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక లోపం

న్యూఢిల్లీ,సాంకేతిక సమస్య కారణంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం కోల్‌కతా విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. కోల్‌కతా-భువనేశ్వర్- బెంగళూరు విమానం సోమవారం సాయంత్రం 5:10 గంటలకు కోల్‌కతా నుంచి బయల్దేరింది. అయితే టేకాఫ్ అయిన అరగంట తర్వాత అంటే 5:40 గంటలకు విమానం గాల్లో ఉండగా ఏదో పగిలిన శబ్దం వచ్చినట్లు ప్రయాణికులు పేర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన పైలట్ ముందు జాగ్రత్తగా విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ కోసం ఎయిర్ కంట్రోల్ అధికారులను కోరారు. వారి అనుమతితో విమానాన్ని కోల్‌కతాకు తిరిగి మళ్లించారు. సాయంత్రం 6 గంటల సమయంలో విమానం కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎయిర్‌లైన్స్‌కు చెందిన అధికారులు, సిబ్బంది విమానంలో సాంకేతిక లోపానికి గల కారణాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఇక ఎయిర్‌లైన్స్ అధికారులు ప్రయాణికుల కోసం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటలకు ప్రత్యేక విమానం కోల్‌కతా ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతం

విజయవాడ, సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన కలెక్టరేట్ ఆందోళన విజయవాడలో ఉద్రిక్తతలకు దారి తీసింది. బందర్ రోడ్డులో మున్సిపల్ కార్మికుల డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మె భాగంగా సోమవారం కలెక్టరేట్ ముట్టడికి యత్రించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేయడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. సిపిఎం నేత సిహెచ్.బాబురావుతో పాటు పలువురు కార్మిక నేతలను, మహిళలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కాశీనాథ్ తదితర నాయకులు గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించగా, కొందరిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ చేసిన మరికొంతమంది కార్మికులను హనుమాన్‌పేట కళ్యాణ మండపంలో పెట్టారు. అయినా వారి ఆందోళన కొనసాగింది. వైసీపీ ప్రభుత్వ దౌర్జన్యాన్ని నేతలు తీవ్రంగా ఖండించారు. ఆందోళన ఆపేది లేదని, కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని జరిగిన నిరసన కార్యక్రమాన్ని నిర్భంధంతో అణచవేసే చర్యలు మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ కి వెళ్తున్న మున్సిపల్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వారికి మద్దతు తెలిపిన సిపిఎం నేతలు పి మధు, వి శ్రీనివాసరావు, సిహెచ్ బాబూరావు, తదితరులు. నిరవధిక సమ్మె 14 రోజులుగా చేస్తున్నా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడం లేదని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల, బేతంచెర్ల, డోన్, ఆత్మకూరు, ఆళ్లగడ్డ ,నందికొట్కూరు 500 మందిపైగా మున్సిపల్ కార్మికులు ధర్నాకు దిగారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. గుంటూరు జిల్లా మున్సిపల్ కార్మికుల 14వరోజు నిరవధిక సమ్మెలో భాగంగా మార్కెట్ సెంటర్ నుండి గుంటూరు కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మునిసిపల్ కార్మికులు భైఠాయించారు. శానిటేషన్ వర్కర్ల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని సిఐటియు నాయకులు నందీశ్వర రావు డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కరించాలని శానిటేషన్ వర్కర్స్ చేస్తున్న సమ్మె సోమవారం 13వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సోమవారం పిఠాపురం నగర పంచాయతీ కార్యాలయాన్ని శానిటేషన్ వర్కర్లు ముట్టడించారు. ఈ సందర్భంగా నందీశ్వర రావు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు యేసమ్మ లు మాట్లాడుతూ కనీస వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, చనిపోయిన వర్కర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు జగన్ కనీస వేతనం ఇస్తానని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని హామీ నేటికీ హామీగానే ఉండిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న హెల్త్ అలివేన్స్ కోవిడ్ కాలంలో బకాయిలో ఉన్న ఆరు నెలల వేతనాలను తక్షణం విడుదల చేయాలని అంతవరకు సమ్మె విరమించేది లేదన్నారు.దీని పై కమిషనర్ ఎం సత్యనారాయణ మాట్లాడాతూ సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళుౖత అని స్థానికంగా ఉండే సమస్యల పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కర్స్ లోవబాబు,బి సత్యవతి,సిహెచ్ రామారావు,జి రాజులు,రాజమోహన్,రాములమ్మ, లక్ష్మి, పార్వతి, పైడిరాజు,సింహాచలం తదితరులు పాల్గొన్నారు. పార్వతీపురం, సాలూరు, పాలకొండ, మున్సిపాలిటీకి చెందిన కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం నుండి ప్రధాన రహదారి గుండా ర్యాలీగా కలెక్టరేట్ చేరుకొని కలెక్టరేట్ ముందు బైఠాయించి నేషనల్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# విజిలెన్స్ విచారణ

హైదరాబాద్,జనవరి9: కాళేశ్వరంలో అవినీతిపై విచారణ చేయిస్తామని కొద్ది రోజులుగా ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు కార్యరూపంలోకి వచ్చాయి. ముందస్తుగా మేడిగడ్డ కుంగుబాటుపై విచారణను విజిలెన్స్ కు అప్పగించారు. జలసౌధలోని ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు సోదాలు చేస్తున్నారు. మేడిగడ్డ కుంగుబాటుకు కారణాలేమిటో తేల్చాలని విజిలెన్స్ ను ఆదేశించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మొత్తం పన్నెండు చోట్ల సోదాలు జరుగుతున్నాయని చెప్పారు. మేడిగడ్డ కుంగుబాటుకు కారణాలు.. ఇతర అంశాలను తేల్చాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లుగా తెలిపారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేసేందుకు సిద్ధం అవుతున్న తరుణంలో ఆలోపు బ్యారేజీ కుంగుబాటుకు కారణాలు, బాధ్యులైన అధికారులను విజిలెన్స్ విచారణలో గుర్తించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనను రేవంత్ రెడ్డి సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. ఈ వైఫల్యం వెనుక కేసీఆర్ సర్కార్‌లో బాధ్యత ఎవరు అనేదానిపై ఫోకస్ పెట్టింది. ఇటీవలే మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన మంత్రుల బృందం అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చింది. ఈ క్రమంలో విజిలెన్స్ విచారణకు ఆదేశించడం ఆసక్తికర పరిణామంగా మారింది. కాళేశ్వరం అవినీతిపై న్యాయవిచారణ చేయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి పలుమార్లు అదే ప్రకటన చేశారు. మంత్రుల బృందం ఇటీవల మేడిగడ్డను సందర్శించింది. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.4600 కోట్లు ఖర్చు చేసినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఒక పిల్లర్ 1.2 మీటర్లు కుంగిందని.. మరో మూడు పిల్లర్లపై ఆ ప్రభావం పడిందని పరిశీలన చేసిన తర్వాత వెల్లడించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడంపై విచారణలో తప్పు చేసినట్లుగా తేలిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖలో గోప్యత, రహస్య జీవోలు, అవినీతి జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. వీటిపై విచారణ చేసి.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ఇరిగేషన్ శాఖలో పారదర్శకత ఉండాలని ఆయన చెబుతున్నారు కాళేశ్వరంపై విచారణ కోట్లాది ప్రజలు విశ్వాసంతో ముడిపడి ఉన్న అంశమన్నారు.అంతా పారదర్శకంగా జరుగుతుందని చెబుతున్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగుబాటుకు కారణాలు, బాధ్యులను గుర్తించే పనిలో పడ్డారు అధికారులు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు కార్యాలయాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. మహాదేవపూర్ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో రికార్డులను విలువైన పత్రాలను అధికారుల బృందం పరిశీలిస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంప్ హౌస్‌లకు సంబంధించిన కార్యాలయాల్లో అధికారుల బృందాలు తనిఖీలు చేపట్టారు. పది ప్రత్యేక బృందాలతో దాడులు కొనసాగు తున్నాయి. విజిలెన్స్ అధికారుల తనిఖీలపై మంత్రి ఉత్తమ్‌కుమార్ మాట్లాడుతూ.. మేడిగడ్డపై విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మేడిగడ్డ కారణాలేంటో తేల్చాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించామని.. మొత్తం 12 చోట్ల తనిఖీలు జరుగుతున్నాయని ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ వంతెన కుంగిన వార్త రాష్ట్రంలో

# పోలవరం పోరుగు భయం

అమరావతి,నిధుల విడుదల, డిజైన్ల ఆమోదంలో నెలకొన్న తీవ్రమైన ఆలస్యం పోలవరం ప్రాజెక్టు పనుల వేగానికి ఆటంకంగా మారగా ప్రాజెక్టు పురోగతికి అంతర్ రాష్ట్ర సమస్యలు కూడా ఆటంకంగా మారుతున్నా యి. పోలవరం ప్రాజెక్టు వల్ల తమ రాష్ట్రాల్లోని దిగవన ఉన్న అటవీ నివాస గ్రామాలు ముంపునకు గురవుతాయని ఒడిశా, చత్తీస్‌గఢ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ముంపుపై ఆయా రాష్ట్రాలకున్న అనుమానాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా కార్యాచరణ మాత్రం నత్తనడకన కొనసాగు తోంది. పోలవరం లో గోదావరి వరద ఉధృతి పెరిగితే శబరి, సీలేరు నదీ పరీవాహక ప్రాంతాల్లోని అనేక గ్రామాలకు ముంపు ఉంటుం దని ఆయా రాష్ట్రాలు వాదిస్తున్నాయి. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు డిజైన్లలో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తున్నా యి. ఈ మేరకు కేంద్ర జలశక్తికి రెండు రాష్ట్రాలు రాతపూర్వక అభ్యంతరాలు పంపించాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి ఈ వివాదం కొనసాగుతూనే ఉన్నా ఇంతవరకు పరిష్కారం లభించలేదు. దీంతో పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఏర్పడే సాధారణ ముంపును నివారిం చేందుకు శబరి, సీలేరు నదులకు కరకట్టలు నిర్మించాల్సి ఉండగా ఆ పనులు చేసేందుకు రెండు రాష్ట్రాలు నిరాసక్తత వ్యక్తం చేస్తున్నాయి.కరకట్టల నిర్మాణానికి వీలుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను వేరే చోటకు తరలించేందుకు తక్షణం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని ఒడిశా, చత్తీస్‌గఢ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోవటం లేదు. ప్రజాభిప్రాయ సేకరణకు అంగీకరిస్తున్నట్టు– ప్రకటిస్తూనే ఆచరణలో అమలుకు మాత్రం పూనుకోవటం లేదు. ఫలితం గా పోలవరం పురోగతికి ఇది ఆటంకంగా మారే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. వరద ఉధృతి అదుపు తప్పితే బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల కరకట్ట నిర్మాణం వల్ల తరలించాల్సిన అవసరం ఉన్న గ్రామాలతో పాటు– అదనంగా అనేక ప్రాంతాలు నీట మునుగుతాయనీ, వేలాది మంది నిరాశ్రయులవుతారనీ, ప్రాజెక్టు డిజైన్ మార్చటం ఒక్కటే దీనికి ఏ–కై–క పరిష్కార మార్గమని రెండు రాష్ట్రాలు వాదిస్తున్నాయి. దీనిపై గోదావరిలో వరద ఉధృతి అంచనాలను లెక్కకట్టి ముంపు తీవ్రతను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం జాయింట్ కమిటీ–ని కూడా నియమించింది. ఈ కమిటీ–లో ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖ అధికారులతో పాటు– సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి), పోలవరం ప్రాజెక్టు అథారిటీ–కి చెందిన ఉన్నతాధికారులు కూడా ఉన్నారు. ఈ కమిటీ– కూడా ఒడిశా, ఛచత్తీస్‌గఢ్ ముంపు అనుమానాలను పూర్తి స్థాయిలో నివృత్తి చేయలేకపోతోంది. ప్రజాభిప్రాయానికి రెండు రాష్ట్రాలు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవటంతో శబరి, సీలేరు కరకట్టల నిర్మాణం ఎలా చేపట్టాలన్న దానిపై ఉన్నతస్థాయిలో చర్చ కొనసాగుతుంది.



ఏపీ ప్రభుత్వం హామీ..

సీలేరు, శబరి నదుల ద్వారా ముంపు సమస్య ఏర్పడకుండా ఒడిశాలో రూ.378.696 కోట్లతో 30.2 కిలో మీటర్లు, చత్తీస్‌గఢ్‌లో రూ.332.3 కోట్లతో 29.12 కిలోమీటర్ల కరకట్టల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. కరకట్టల నిర్మాణం కోసం ఆయా ప్రభుత్వాలు ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియను పూర్తి చేసేంతవరకు పోలవరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయకుండా జాగ్రత్తలు వహించేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీ– (పీపీఏ) కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. ఏపీ ప్రభుత్వం కూడా ప్రాజెక్టులో నీటి నిల్వకు అవకాశం లేకుండా చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో ప్రాజెక్టు స్టాప్ వర్క్ ఆర్డర్లు ఇవ్వాలంటూ చేస్తున్న డిమాండ్లను ఒడిశా, చత్తీస్‌గఢ్‌లు వెనక్కి తీసుకున్నప్పటికీ కరకట్టల నిర్మాణానికి అవసరమైన ముంపు గ్రామాల తరలింపు ప్రక్రియనూ, అందుకు అవసరమైన ప్రజాభిప్రాయసేకరణ ప్రక్రియను ముందుకు సాగనీయటం లేదు. ఒడిశా, చత్తీస్‌గఢ్‌లు గోదావరిలో 58 లక్షల క్యూసెక్కుల ఆధారంగా ముంపు భయాన్ని ప్రకటిస్తున్నాయి. నిజానికి 58 లక్షల క్యూసెక్కుల వరద 500 ఏళ్లకు ఒక సారి రావచ్చనీ..అది కూడా నిర్దిష్టంగా వెల్లడించలేమని దీనిపై అధ్యయనం చేసిన ఐఐటి–రూర్కే నివేదిక వెల్లడించింది.కేంద్ర జలశక్తి కూడా పోలవరం ప్రాజెక్టు డిపిఆర్–1ను ఆమోదించే సందర్భంలో గోదావరిలో 36 లక్షల క్యూసెక్కుల స్థాయి వరద వచ్చినప్పుడు పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల ఏర్పడే ప్రభావాన్నే పరిగణనలోకి తీసుకుంది. ఒడిశా, చత్తీస్‌గఢ్‌లు మాత్రం 50 లక్షల క్యూసెక్కుల నీటిని కిందకు వదిలేలా పోలవరం స్పిల్ వే నిర్మించారనీ.. దీని వల్ల వరద నీటి మట్టం గరిష్ట స్థాయిని కూడా దాటినప్పుడు సీలేరు, శబరిలు ఉప్పొంగితే ఒడిసాలోని అనేక ప్రాంతాలు ముంపునకు గురవుతాయన్న వాదనకే కట్టు–బడి ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల వరకు నీటిని నిల్వ చేస్తామనీ, దీని వల్ల బ్యాక్ వాటర్ సమస్యే ఉత్పన్నం కాదని ఏపీ వాదిస్తోంది.ఏదిఏమైనా కేంద్ర ప్రభుత్వం పీపీఏ, సిడబ్ల్యుసీ, జలవనరుల శాఖ ఉన్నతాధికారుతో నియమించిన జాయింట్ కమిటీ– వీలైనంత తొందరగా అంతర్ రాష్ట్ర వివాదాలను పరిష్కరించటం వల్ల పోలవరం ప్రాజెక్టు సాంకేతిక అవరోధాలను తొలగించాలని కోరుతున్నారు.

# భారత్‌పై ఎర్ర సముద్రం ఎఫెక్ట్..

## నౌకలపై హౌతీ మిలిటెంట్ల దాడులతో 2.5 లక్షల కోట్ల నష్టం!



న్యూఢిల్లీ, ఎర్ర సముద్రం ప్రభావం.. భారతీయ వర్తక, వాణిజ్యంపై గట్టిగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెడ్ సీలో సంక్షోభం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023–24) దేశీయ ఎగుమతుల గత ఆర్థిక సంవత్సరం (2022–23)తో పోల్చితే 6.7 శాతం మేర తగ్గవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. 2022–23లో భారత్ నుంచి 451 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అయితే ఈ 2023–24లో 421 బిలియన్ బ్రాండ్‌కే పరిమితం కావచ్చని రిసెర్చ్ అండ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కాంట్రీస్ (ఆర్ఐఎస్) చెప్తున్నది. దీనితో 30 బిలియన్ డాలర్లు (రూ.2.50 లక్షల కోట్లు) వరకు పడిపోవచ్చని తెలుస్తున్నది. ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలకు హౌతీ మిలిటెంట్ల నుంచి ప్రమాదం పొంచి ఉండటంతో కంటైనర్ షిప్పింగ్ రేట్లు అమాంతం పెరిగాయి.సరకులకు సంబంధించిన బీమా ప్రీమియంలూ భారీగా తయారయ్యాయి. దీంతో ఎగుమతిదారులు వెనుకడుగు వేస్తున్నట్టు ఆర్ఐఎస్ డైరెక్టర్ సచిన్ చతుర్వేది చెప్తున్నారు. ఇప్పటిక ఎగుమతిదారులు 25 శాతం ఎగుమతుల్ని ఆపేసినట్టు దేశీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఇవో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. ఇక గత నెల ప్రథమార్ధంతో పోల్చితే ఇప్పుడు ఎర్ర సముద్రం మీదుగా వెళ్లే నౌకలు దాదాపు 44 శాతం తగ్గాయని ప్రపంచంలోనే అతిపెద్ద షిప్ బ్రోకర్ క్లార్క్‌సన్ రిసెర్చ్ గుర్తుచేస్తున్నది. సరకు రవాణా సామర్థ్యం కూడా 40 లక్షల టన్నుల నుంచి 25 లక్షల టన్నులకు తగ్గిందంటున్నారు.

ఎర్ర సముద్రంలో ఏం జరుగుతోంది?

ఇరాన్ అండదండలతో రెచ్చిపోతున్న హౌతి తిరుగుబాటుదారులు.. గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ ఎర్ర సముద్రంలో నౌకలపై విరుచుకుపడ్డారు. ఆసియా, ఐరోపా దేశాల మధ్య వర్తక, వాణిజ్యానికి వీలుగా హిందూ మహాసముద్రం, మెడిటరేనియన్ సముద్రం నడుమ ఉండే వారధే ఈ ఎర్ర సముద్రం. దీనికి ఒక చివరన సూయెజ్ జలసంధి ఉంటే.. మరో చివరన బాబ్ ఎల్–మండేబ్ జలసంధి. 30 దిగువ వెడల్పుండే ఈ బాబ్ ఎల్–మండేబ్ జలసంధిలోనే నిరుడు నవంబర్‌లో కనీవినీ ఎరుగని మోడ్‌లో ఓ నౌకను హౌతీ తిరుగుబాటుదారులు హైజాక్ చేశారు. ఏకంగా హెలీక్యాప్టర్ ద్వారా నౌకపై దిగి, తమ అధీనంలోకి వారి షిప్‌ను తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ మార్గం గుండా మార్స్, హపాగ్–లాయిడ్ వంటి అగ్రశ్రేణి షిప్పింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను తాత్కాలికంగా ఆపేశాయి. వైద్యశాలల ధరల్ని బాగా పెంచి నడిపించే సాహసం చేస్తున్నారు. ఈ పరిణామం యావత్తు ఆసియా–ఐరోపా ట్రేడింగ్‌ను ప్రభావితం చేస్తోంది. ప్రపంచ వాణిజ్యంలో ఈ మార్గం గుండా జరిగే ఎగుమతి–దిగుమతుల వాటా 12 శాతంగా ఉన్నది. కాగా, నిజానికి మొదట్లో ఇజ్రాయెల్ నౌకలనే హౌతీ రెబల్స్‌ను లక్ష్యంగా చేసుకుంది. కానీ ఆ తర్వాత అన్ని నౌకలపైనా క్షిపణులతో దాడులకు తెగబడుతున్నారు.

భారత్‌కు వచ్చిన నష్టమేమిటి?

హౌతి తిరుగుబాటుదారుల దుశ్చర్యతో హిందూ మహాసముద్రంలో భాగమైన అరేబియా సముద్రం ద్వారా భారత్ నుంచి ఐరోపా, అమెరికా ఈస్ట్ కోస్ట్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు జరిగే వాణిజ్యం ఇబ్బందుల్లో పడింది. మెడిటరేనియన్ సముద్ర తీరంలోని ఆయా దేశాలకు బాబ్ ఎల్–మండేబ్ జలసంధి ద్వారా ఎర్ర సముద్రం మీదుగా సూయెజ్ జలసంధి నుంచే భారతీయ ఎగుమతులు చేరుతున్నాయి. అలాంటిది బాబ్ ఎల్–మండేబ్ జలసంధిపై హౌతి తిరుగుబాటుదారులపై దాడులు జరుగుతుండటంతో ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీనితో ఈ రూట్‌కు ప్రత్యామ్నాయం.. కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ తిరిగి వెళ్లడమే. ఇలా వెళ్తే 6వేల దూరం పెరుగుతుంది. అదనంగా 10 రోజులు తాగాల్సి ఉంటుంది. ఇందుకు 10 లక్షల డాలర్ల వరకు మరో ఇంధన ఖర్చు అవుతుంది.ఈ బీమా ఖర్చు కూడా భారీగానే తయారవుతుంది. ఇక ఇదే మార్గం గుండా భారత్‌కు ముడి చమురు దిగుమతులూ జరుగుతున్నాయి. దీంతో దేశంలో ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభిస్తున్న భయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, భారత్‌కు వస్తున్న క్రూడాయిల్ నౌకలపై హౌతి రెబల్స్.. డ్రోన్లతో దాడులు జరిపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వీటిని భారత ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. మరోవైపు హౌతి రెబల్స్‌ను అడ్డుకునేందుకు సౌదీ అరేబియాతో కలిసి అమెరికా సైన్యం రంగంలోకి దిగవచ్చన్న సమాచారం కూడా ఉంది. ఇదే జరిగితే పరిస్థితులు ఇంకే వైపు మళ్లుతాయోనన్న ఆందోళనలు వ్యాపార వర్గాల్లో ఉన్నాయి.

# ప్రజలు బిఆర్ఎస్‌ను తిరస్కరించలే

హైదరాబాద్, ఖమ్మం వంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్పితే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని పూర్తిగా తిరస్కరించలేదని ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. నేడు ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గస్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 39 ఎమ్మెల్యే సీట్లను గెలవడంతో పాటు 11 స్థానాలు అత్యల్ప మెజారిటీతో చేజారిపోయామన్నారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తికి కారణాలు చర్చించుకుని.. సమీక్షించుకుని ముందుకు సాగుతామని తెలిపారు. వాగ్దానం చేసిన దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో అసహనం ప్రారంభమైంది. ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతం. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీని తిరస్కరించి కాంగ్రెస్‌ను గెలిపించారు. కేవలం ఏడాదిన్నర స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీ మీద జనం విశ్వాసాన్ని కోల్పోయారు. నాటి లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలయ్యింది. ఆ ఎన్నికల్లో అదే ప్రజలు టీడీపీని తిరిగి భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఉండదు. గత నెల రోజుల ఎన్నికల అనంతర పరిణామాలను పరిశీలిస్తే మరోసారి ఇది రుజువైంది. ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద బీఆర్ఎస్ వత్తిడి తెస్తోంది‘ అని కేటీఆర్ అన్నారు. ఖమ్మం జిల్లాలో నేతల మధ్య విభేదాలు ఎక్కువ అయ్యాయని.. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు ఓడి పోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇక నుంచి నేతల మధ్య వర్గ విభేదాలు పక్కన పెట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.. లేకపోతే పార్టీకి మరింత నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

# పందెంకోళ్లకు పెరుగుతున్న గిరాకీ

భీమవరం,పండుగకు మరో వారం రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఇప్పటి నుంచే కోడి పందాలు చూసే వారితో పాటు.. నిర్వహించేవారు.. పందాలు కాసేవారు కూడా ఉత్సుకతతో నిరీక్షిస్తున్నారు. సంక్రాంతి వస్తుందంటే సొంతూరుకు ఎప్పుడు వెళదామా...కోడి పందాలు ఎప్పుడు జరుగుతాయా అని పలువురు ఎదురుచూస్తుంటారు. సంక్రాంతి పండుగ సంస్కృతిలో కోడి పందాలు భాగమయ్యాయి. పండుగ మూడు రోజులు పందెంరాయుళ్ల హడావుడి అంతాఇంతా కాదు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో కోడి పందాలకు సన్నద్ధమవుతున్నారు. వివిధ రకాల జాతుల కోడిపుంజులను లక్షలు పెట్టి కొనుగోలు చేస్తారు. అదే స్థాయిలో వాటికి బలవర్ధకమైన ఆహారం అందజేస్తారు. అంతేగాక వాటికి ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తుంటారు. బరిలో నిలిచేప్పుడు పుంజులు తొందరగా అలిసిపోకుండా ఎంతసేపైనా ప్రత్యర్థి పుంజును ఢీకొనేలా వాటికి శిక్షణ ఇస్తారు. ఒక్కో పుంజుకు రోజుకు వంద నుంచి రూ.1000 వరకు ఖర్చు చేస్తారు. పందానికి తయారయ్యే పుంజులకు రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పైనే ఖర్చు చేస్తారు. పందెపు కోళ్లను తయారు చేయటంలో నిర్వాహకులు తీసుకునే జాగ్రత్తలు చూస్తే ఆశ్చర్యం చెందాల్సిందే. ఇలా సిద్ధమైన ఒక్కో పుంజు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. పందాలు వేసే కోడి పుంజుల్లో తెల్ల నెమలి, కోడి నెమలి, గౌడ నెమలి, కాకి డేగ, నెమలి కక్కెర, నల్ల కక్కెర, రసంగి, గాజు కక్కురాయి, అబ్రాస్, ఎర్రడేగ వంటి జాతులు ఉంటాయి. నిత్యం కోళ్లకు బలమైన ఆహారంతో పాటు వ్యాయామం చేయించి సంక్రాంతి పండుగ ఎప్పుడు వస్తుందా, కోడి పందాలు ఎప్పుడు వేద్దామా అనే రీతిలో పుంజులను తయారు చేస్తారు. కోడి రంగు, జాతిని ఎంపిక చేసి ఆ రోజున ఏ పుంజుతో పందెం వేయాలో ప్రణాళికలు రూపొందించే పనిలో ప్రజలు నిమగ్నమయ్యారు. సంక్రాంతి పందాలకు ఏర్పాట్లు కోళ్లను సిద్ధం చేస్తున్న సంరక్షకులు పుంజులకు బలవర్ధకమైన ఆహారంతో పాటు శిక్షణ ఇచ్చి రెడీ చేస్తున్నారు. సంక్రాంతి.. అంటే రైతుల పండుగ. సంక్రాంతి నెల ప్రారంభం నుంచి పల్లెల్లో సందడే సందడి. ముంగిళ్లు రంగవల్లులతో నిండిపోతుంది. అయితే కొందరికి మాత్రం పందాల సంబరం. ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తోన్న సంక్రాంతి పర్వదినం సమీపిస్తోంది. దీంతో పందెంరాయుళ్లు కోడి పందాలకు సిద్ధమవుతున్నారు. తీర ప్రాంతంలో బరులతో పాటు కోళ్లను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పందాల కోళ్లకు ప్రత్యేక శిక్షణ, ఆహారం అందజేస్తున్నారు. ఇలా సిద్ధమైన కోళ్ల కోసం పందెం రాయుళు పోటీపడుతున్నారు. పండుగ మూడు రోజుల సమయంలో పందాలు భారీగా వేసేందుకు తీరప్రాంత ప్రజలు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దూర ప్రాంతాల్లోని బంధువులు, స్నేహితులకు ఆహ్వానాలు కూడా పంపారు. గ్రామాల్లో కుటుంబం, బంధువుల సమక్షంలో కోడి పందాలు వేసుకునేందుకు ఇప్పటి నుంచే పలువురు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పందాలకు జిల్లావాసులే కాకుండా తెలంగాణరాష్ట్రం నుంచి కూడా పెద్దసంఖ్యలో పందెంరాయుళ్లు తరలివస్తుంటారు. అయితే పండుగకు ఐదు నెలల ముందు నుంచే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు.

# వైసిపిలో కొనసాగుతున్న ఇన్‌ఛార్జ్‌ల మార్పు

అమరావతి,వైసీపీ అధిష్ఠానం పలు నియోజకవర్గాల ఇంఛార్జుల మార్పు పక్రియ కొనసాగిస్తోంది. ఇప్పటికే 2 జాబితాలను విడుదల చేసిన సీఎం వైఎస్ జగన్ రెడ్డి మూడో జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పలువురు వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలకు పార్టీ పెద్దల నుంచి పిలుపు వెళ్లింది. ఈ జాబితాలో నందికొట్కూరు, మార్కాపురం, విజయనగరం, కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జుల నియామకానికి సంబంధించి ఆయా నేతలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సోమవారం చర్చించారు. నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి మార్పు కసరత్తులో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గ ప్రస్తుత ఇంచార్జి బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి సీఎంవో నుంచి పిలుపు వెళ్లింది. దీంతో సోమవారం సీఎంవోకు చేరుకుని ముఖ్యమంత్రి జగన్‌ను కలిశారు. నందికొట్కూరు ప్రస్తుత ఎమ్మెల్యే ఆర్థర్ అభ్యర్థిత్వాన్ని బైరెడ్డి వ్యతిరేకిస్తున్న పరిస్థితుల్లో ఎస్సీ రిజర్వ్ స్థానమైన ఇక్కడి నుంచి కొత్త అభ్యర్థి ఎంపికపై చర్చించినట్టు సమాచారం. కాగా బైరెడ్డి ఎవర్ని నిలబెట్టినా జగన్ ఓకే అనే పరిస్థితి ఉందని ఆయన అభిమానులు చెప్పుకుంటున్నారు. మొత్తానికి చూస్తే బైరెడ్డికి జగన్ రెడ్డి కీలక బాధ్యతలే కట్టబెట్టబోతున్నారని రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అటు మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి నియామకంపై సీఎం కసరత్తు మొదలుపెట్టారు. ఈ మేరకు సీఎం క్యాంప్ కార్యాలయానికి ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిలకు పిలుపు వెళ్లడంతో ఇరువురు నేతలు తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కాసేపటి క్రితమే ఇరువురు నేతలో సీఎం చర్చలు చేపట్టారు. అలాగే విజయనగరం పార్లమెంట్ ఇంచార్జి నియామకంపై ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో సీఎం జగన్ సమావేశమయ్యారు. సమావేశంలో వైసీపీ ఉత్తరాంధ్ర ఇంచార్జి వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి నియామకానికి సంబంధించి డోన్ ఎమ్మెల్యే, మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని సీఎం జగన్ సీఎంవోకి పిలిపించినట్లు తెలుస్తోంది. అంతకుముందు.. వైసీపీ పెద్దల పిలుపుమేరకు చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా మరోసారి తాడేపల్లి సీఎం కార్యాలయానికి వచ్చారు. అలాగే చిత్తూరు ఎమ్మెల్యే ఆరాని శ్రీనివాసులు కూడా సీఎంవోకు చేరుకున్నారు. వీరితో పాటు బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ తాడేపల్లికి వచ్చారు. పార్టీలో జరిగే పరిణామాలపై ఇటీవలే బహిరంగంగానే డొక్కా అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తనకు సీఎం ను కలిసేందుకు అవకాశం కల్పించడం లేదనే అసంతృప్తితో డొక్కా ఉన్నారు. సీఎం అపాయింట్‌మెంట్ ఇప్పించాలని బహిరంగ సభలో నేతలను డొక్కా కోరారు. ఈ క్రమంలో అధిష్టానం పిలుపు మేరకు డొక్కా మాణిక్య వరప్రసాద్ తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ముందుగా నేతలతో సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి, వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల సమావేశమవుతున్నారు. సర్వే నివేదికలు, మార్పుల విషయాన్ని నేతలతో సజ్జల, ధనుంజయ్ రెడ్డి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. పరిస్థితి, అవసరాన్ని బట్టి కొందరు ఎమ్మెల్యేలు, నేతలతోనే కలిసేందుకు సీఎం వైఎస్ జగన్ అనుమతిస్తోన్నట్లు సమాచారం.

# దరఖాస్తుల కంప్యూటీకరణతో జాప్యం

రాజన్న సిరిసిల్ల,అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ, కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో కాలయాపన చేస్తోందని ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. షెడ్యూల్ ప్రకారం చూస్తే వచ్చే మార్చి, ఏప్రిల్ లో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి. అంతకంటే ముందే ఫిబ్రవరిలోనే ఎన్నికల కోడ్ వచ్చే అవకాశముంది. ఈ విషయం తెలిసి కూడా దరఖాస్తుల కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేయడమంటే డ్రామాలాడటమేనని

